సూర్య

18వ వసంతంలోకి

అన్నమయ్య

శనివారం 5 ఏప్రిల్ 2025 : పేజీలు 8




# ఏపీ సైన్స్ సిటీ సీఈవోగా కేశినేని వెంకటేశ్వర్లు

**రాజంపేట,మేజర్ న్యూస్:** ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజవర్గానికి చెందిన టీడీపీ యువనేత కేశినేని వెంకటేశ్వర్లుకి ఏపీ సైన్స్ సిటీ సీఈఓ పదవి వరించడం అభినందనీయం అని సిబిఎన్ ట్రస్ట్ చైర్మెన్ జి.అభినేత్ర తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ స్థాయి నుండి టి ఎన్ ఎస్ ఎఫ్, తెలుగు యువనేతగా వివిధ స్థాయిలో పనిచేసి, ఐటీ ప్రొఫెషన్ ని సైతం వదులుకొని పార్టీ కోసం కృషి చేసిన కేశినేని వెంకటేశ్వర్లు ఏపీ సైన్స్ సిటీ సీఈఓగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆయనకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేసారు.

# వేల్పుల వెంకటేష్ కుటుంబానికి అండగా ఉంటాం

## -ఐటిడిపి రాష్ట్ర అధ్యక్షులు చింతకాయల విజయ్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆర్థిక ఇబ్బందులతో తెలుగుదేశం ఐటీడీపీ కార్యకర్త వేల్పుల వెంకటేష్ ఆత్మహత్యాయత్నం చేసిన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో శుక్రవారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వేల్పుల వెంకటేష్ ను పరామర్శించిన చింతకాయల విజయ్ వేల్పుల వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పారు.వేల్పుల వెంకటేష్ పిల్లలని ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివిస్తామని ఆయన హామీ ఇచ్చారు.అలాగే కుటుంబాన్ని సంపూర్ణంగా ఆదుకుంటామని చెప్పారు.విజయ్ వెంట,మదనపల్లె ఎమ్మెల్యే తనయుడు అక్బర్ జునైద్ తదితరులు ఉన్నారు.వేల్పుల వెంకటేష్ ఘటన తెలిసిన ఐటిడీపీ సభ్యులు అయిన పురుషోత్తం నాయుడు,రాయల్ రెడ్డి,స్పందించిన విషయం తెలుసుకొని వాళ్ళని అభినందించాడు.ఐటీడీపీ సభ్యులు ఎవరు ఇటువంటి అఘాయిత్యానికి ఒడికట్టకూడదని

మిగతా 2లో

# తగ్గేదేలే

# శిక్షించాల్సిన చోటే శిక్షణ



- చట్టవిరుద్ధమైన నిర్మాణాలలో చట్టాలపై శిక్షణ
- కబ్జాదారులకు మద్దతు కొనసాగిస్తున్న జిల్లా రెవెన్యూ యంత్రాంగం

-ఎంత అప్రతిష్ట మూటగట్టుకుంటున్నా వెనక్కి తగ్గని అధికారులు

-“శిక్షించాల్సిన చోట శిక్షణ” అంటూ సెటైర్లు వేస్తున్న విద్యార్థి సంఘాలు

-వరుస సంఘటనలతో నవ్వుల పాలవుతున్న రెవెన్యూ యంత్రాంగం

**అన్నమయ్య జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:**
రాజంపేట డివిజన్ పరిధిలోని రెవెన్యూ సిబ్బందికి రెవెన్యూ అంశాలు, చట్టాలపై బుధవారం పట్టణ శివార్లలోని అన్నమాచార్య యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కబ్జాదారులకు కొమ్ము కాయడంలో తగ్గేదేలే అన్నట్లు నడుచుకుంటున్న రెవెన్యూ అధికారులు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసింది సిబ్బంది శిక్షణ కోసమా? యూనివర్శిటీ రక్షణ కోసమా? అని స్థానికులు, ఫిర్యాదుదారులతో పాటు కొందరు అధికారులు కూడా చెవులు కొరుక్కుంటున్నారు. తాళ్లపాక

మిగతా 2లో

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

-పట్టణంతో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పుదాం

-మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

-ఊర్లకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం ఇవ్వండి

-బైక్ స్టంట్లు చేసిన యువకులపై కేసు నమోదు

-మహిళల రక్షణ కోసం శక్తి యాప్

-బెట్టింగ్ వలయంలో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు

-మీడియాతో అర్బన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ చలపతి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**



అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని అర్బన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ బివి చలపతి పేర్కొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడినప్పటి నుంచి రాయచోటి పట్టణం పెరిగిపోయిందన్నారు. అంతే కాకుండా రాయచోటి పట్టణానికి చాలా ప్రతిష్టమైన పేరు ఉన్నదని తెలిపారు. పట్టణంలో ప్రతి ఒక్క షాపు యాజమాని రాత్రి 10.30 గంటలకు షాపులు మూసి వేయాలని సూచించారు. దీని వల్ల షాపుల్లో పనిచేసే వర్కర్లు సేఫ్‌గా ఇంటికి చేరుకుంటారన్నారు. తల్లి దండ్రులు కూడా తమ పిల్లలు ఏమి చేస్తున్నారు, చెడు అలవాట్లకు ఎమైనా గురవుతున్నారా అని గమనించాలన్నారు. మైనర్లకు బైకులు ఇవ్వవద్దని సూచించారు. మైనర్లు అధిక వేగంతో బైకులు నడిపి ప్రమాదాలకు గురైతే తల్లిదండ్రులకు బాధ కలుగుతుందన్నారు. ఒక వేళ మైనర్లకు బైకులు ఇచ్చినట్లయితే వారితో పాటు వారి తల్లిదండ్రులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుత వేసవిలో చాలా మంది తమ బంధువుల ఇళ్లకు వెళ్లుతుంటారని అలాంటి వారు





పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చి ఊర్లకు వెళ్లిన వారి ఇళ్లపై నిఘా ఉంచుతామని తెలిపారు. అంతే కాకుండా కాలనీ వాసులు ప్రతి ఒక్కరు సి సి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీటి వల్ల దొంగతనాలు అరికట్ట వచ్చు నని తెలిపారు.

మిగతా 2లో

# అభివృద్ధికి నోచుకోని బౌద్ధారామాలు

- గత ప్రభుత్వంలో టూరిజం అభివృద్ధి అంటూ లక్షల ఖర్చు

- ఎటువంటి అభివృద్ధి లేదు - కొన్ని ఏళ్ల నాటి శాసనాలు ఇక్కడ లభ్యం

- ఏపీ టూరిజం లో నందలూరు కి దక్కని ప్రాధాన్యత..

**నందలూరు మేజర్ న్యూస్:**
నందలూరు మండలంలోని ఆడపూరు గ్రామపంచాయతీలో గల బౌద్ధారామాలు చాలా పురాతన చరిత్ర కలిగినది. బౌద్ధులు సంచరించిన ఆనవాళ్లు ఈ క్షేత్రంలో నిక్షిప్తంగా కనపడతాయి ఈ బౌద్ధారామాలు ఏపీ టూరిజం శాఖ అభివృద్ధికి నోచుకోవడం లో విఫలమయిందనే చెప్పవచ్చు. గత ప్రభుత్వం ఏపీ టూరిజం శాఖ డైరెక్టర్ ఈ ప్రాంతానికి వచ్చి అభివృద్ధి

మిగతా 2లో



## న్యాయవాది మొహమ్మద్ సలీంకి హైకోర్టులో కీలక బాధ్యతలు

**- శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు,ప్రముఖులు**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది మొహమ్మద్ సలీంకి అరుదైన గౌరవం లభించింది.ఏపీ. స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్, విజయవాడకు స్టాండింగ్ కౌన్సెల్‌గా,నియమిస్తూ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ ఉత్తర్వులను జారీ చేశారు.హైకోర్టు నిబంధనల ప్రకారం ఆయన ఈ పదవిలో మూడేళ్లపాటు కొనసాగుతారు.ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ మొహమ్మద్ సలీంకి ఇటువంటి కీలక పదవి లభించడం గర్వకారణమన్నారు.ఇందులో భాగంగా మొహమ్మద్ సలీంకి నియోజకవర్గంలో న్యాయవాదులు,రాజకీయ నాయకులు,ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

## రైల్వే కోడూరు ప్రధాన రహదారిలో ఉన్న డ్రైనేజీకీ మోక్ష మెప్పుడో



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే పట్టణంలో ప్రధాన రహదారి లో డ్రైనేజీ ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియక ప్రజలు తికమక పడుతున్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన కోడూరులో కొద్దిపాటి వర్షానికి రోడ్లంతా కొన్ని సంవత్సరాలుగా జలమయం అవుతున్నా పంచాయతీ అధికారులు కానీ రాజకీయ నాయకులు కానీ, పట్టించుకునే నాథుడే లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.గత 20 సంవత్సరాలుగా ఉన్న ఎమ్మెల్యే కూడా పట్టించుకో లేదు.ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో నైనా ఈ డ్రైనేజీని నిర్మిస్తారా,అన్న అనుమానాలు బలంగా ప్రజలలో రేకిస్తున్నాయి.వర్షం వస్తే ఒకే రోడ్డు ఉండటంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.శుక్రవారం రైల్వే కోడూరులో కొద్దిపాటి వర్షానికే వాహనదారులకు, పాదాచారులకు ట్రాఫిక్ వల్ల అంతరాయం ఏర్పడింది.ఈ సమస్య ఎప్పుడూ తీరుతుందని కోడూరు ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తొమ్మిది నెలల కావస్తున్నా అదో ఇదో అని కాలయాపన చేస్తూ ఉన్నారు.ఈ రైల్వే కోడూరు డ్రైనేజీ ఎప్పుడు మోక్షం కలుగుతుందని మండలంలోని ప్రజలు తీవ్ర నిరాశకు గురౌతున్నారు.ఈ సమస్య ఎప్పుడూ పరిష్కారం చూపుతారో వేచి చూడాల్సిందే.

## వేల్పుల వెంకటేష్ కుటుంబానికి అండగా ఉంటాం



**(మొదటి పేజీ తరువాయి)** రెండు చేతులు జోడించి నమస్కరిస్తున్నట్లు తెలిపాడు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు,యువ నాయకుడు జునైద్ అక్బరీ, పట్టణ ఉపాధ్యక్షుడు యర్రబల్లి వెంకటరమణారెడ్డి,ఒకటో వార్డ్ ఇంచార్జ్ మల్లికార్జున నాయుడు,ఒకటో వార్డ్ అధ్యక్షుడు డాన్స్ రెడ్డప్ప, ఎస్.ఏ.మస్తాన్, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు కాశీ శ్రీరామ్ వాల్మీకి,పూలకుంట్ల హరిబాబు, చిన్న మహేష్,శ్రీనివాసులు. ఐటిడిపి. చంద్రమోహన్ నాయుడు,గురు, అనిల్ రెడ్డి, గురుమూర్తి, రెడ్డి శేఖర్,బాలమాలి శేఖర్,చల్ల చలపతి, మరియు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోని బౌద్ధారామాలు

**(మొదటి పేజీ తరువాయి)**కోసం సుమారు రెండు నుంచి ఐదు లక్షల రూపాయలు నిధులు కూడా విడుదల చేయడం జరిగింది. ఆ నిధులు తో ఇక్కడ ఎటువంటి అభివృద్ధి జరగలేదు. ఎంతో ఘన చరిత్ర కలిగిన ప్రాంతం పర్యాటక కేంద్రంగా మాత్రం మారలేకపోవడం మన నాయకుల చేతకాని తనం లేక మండలం పై చిన్న చూపా తెలియని పరిస్థితి. జిల్లా లోని చాలా ప్రాంతాలు పర్యాటకుల కోసం అభివృద్ధి చెందుతూ ఉంటే మన ప్రాంతం మాత్రమే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. గత ప్రభుత్వంలో చాలా సార్లు పర్యాటకశాఖ అధికారులు పర్యటించి ఈ బౌద్ధరామాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని పలమాలు చెప్పినప్పటికీ మాటలకే పరిమితమయ్యాయే తప్ప ఇంతవరకు ఎటువంటి అభివృద్ధి జరగలేదు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. జిల్లా లోనే మొదటగా ఇక్కడ బుద్ధులు తిరిగిన ఆనవాలు ఉన్నాయి. మండలంలో అతి పురాతన దేవాలయాలు , చారిత్రిక కట్టడాలు ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ నుండి ఎటువంటి సహకారం లేక శిథిలావస్థలోనికి చేరి, కనుమరుగయ్యే పరిస్థితులు ఉన్నాయని స్థానికంగా ఉన్న ప్రజలు అంటున్నారు. ఎంతో చరిత్ర కలిగిన , ప్రాచుర్యం పొంది న ఈ బౌద్ధారామాలు అభివృద్ధిపై సీత కన్ను ఎందుకు వేస్తున్నారో అర్థం కాని పరిస్థితి. నియోజక వర్గంలో ఉన్న అతి పురాతన శాసనాలు, స్థూపాలు, బౌద్ధులు సంచరించిన ఆనవాలు ఈ ప్రాంతంలో మెండుగా కనబడతాయి. అటువంటి ప్రాంతాన్ని పర్యటకులకు చరిత్రకారులకు తెలిసేలా ఈ ప్రాంతాన్ని పర్యాటక అభివృద్ధి చేయాలని ఎన్నోసార్లు స్థానికంగా ఉన్న ప్రజలు అర్జించుకున్న ఎటువంటి ఫలితం లేదు. ఇప్పటికైనా ఈ చరిత్ర కలిగిన బౌద్ధారామాలను పురాతన ఆలయాలను పునః నిర్మించి పర్యటన ప్రాంత అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నారు.



## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)**సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల చాలా కేసులు ఛేధించినట్లు ఆయన తెలిపారు. సిసి కెమరాలతో అనుక్ష ణం పర్యవేక్షించడంతో క్రైం రేటు కూడా తగ్గిందన్నారు.

**బైక్ స్టంట్లు చేసిన యువకులపై కేసు నమోదు:**



రాయచోటి పట్టణం మదనపల్లి మార్గంలో స్కూటీపై వేగంగా స్టంట్లు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు అర్బన్ సిఐ చలపతి తెలిపారు. సదరు యువకులకు డ్రైవింగ్ లైసెన్సు లేకపోవడం, యువకులకు బండిని ఇచ్చిన యజమానిని కూడా కేసులో ముద్దాయిగా చేర్చడం జరిగిందన్నారు. కావున రాయచోటి ప్రజలందరికీ మరొకసారి పోలీస్ తరఫున విజ్ఞప్తి చేయడం ఏమనగా పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరూ కూడా బైకులు ఇవ్వవద్దని సూచించారు . ఒక వేళ ఇచ్చినట్లయితే వారు వేగంగా ప్రయాణించి ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులకే బాధను కలి గిస్తుందన్నారు. దీని దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరిం చాలని సూచించారు.

**మహిళలు రక్షణ కోసం శక్తి యాప్:**

మహిళల రక్షణ కోసం శక్తి యాప్ రక్షణ కవచం లాగా ఉపయోగ పడుతుందని, ప్రతి ఒక్క మహిళా తప్పని సరిగా శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని అర్బన్ సిఐ వెంకటా చలపతి సూచించారు. మహిళలు, పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, వేదింపులకు, అఘాయిత్యాలకు పాల్పడిన వారిపై పోలీసు వ్యవస్థ కఠిన మైనటువంటి చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు గడిచిన రెండు సంవత్సరాల కాలంలో మైనర్లపై దాడులకు పాల్పడిన వారిపై నిఘా ఉంచా మన్నారు. అందులో బాగంగా పిల్లలపై వివిధ నేరాలకు పాల్పడిన 13 మందిపై రౌడీ షీటర్లగా కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. చిన్న పిల్లలు మహిళల పట్ల ఎవరైనా అనుచితగా ప్రవర్తించిన వారిపై పోలీసు వారు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

**బెట్టింగ్ ఓ విష వలయం:**

బెట్టింగ్ అనేది ఓ విష వలయం లాంటిదని, బెట్టింగ్ ముసుగులో పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు అని రాయచోటి అర్బన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ బివి చలపతి పేర్కొన్నారు. క్రికెట్ బెట్టింగ్ పాల్పడుతున్న నిర్వహకులపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్లు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు క్రికెట్ మ్యాచ్లను వినోదం కోసం మాత్రమే చూడాలే తప్పా, కుటుంబాలలో విషాదం నింపేలా ఉండకూడదని కోరారు. ఆన్లైన్ బెట్టింగు యాప్ లతో జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. ఆర్థికంగా జీవితాలను నాశనం చేసే బెట్టింగు యాప్ ల జోలికి పోవద్దని ప్రజలను, యువతను ఆయన హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ కు బలి అవుతున్న వారిలో ఎక్కువ శాతం యువతే ఉన్నారన్నారు. సులభంగా అధిక డబ్బును ఆర్జించవచ్చునని యువతకు ఆశ చూపుతూ బెట్టింగ్ ఊబిలో దించుతారన్నారు. ఒక్కసారి బెట్టింగ్ లకు అలవాటు పడితే ఆ ఊబి నుంచి బయటకు రావడం కష్టతరమన్నారు. బెట్టింగ్ లో ఒకసారి ఆదాయం వచ్చినా పలు మార్లు నష్ట పోవడం జరుగు తుందని తెలిపారు. ఆ నష్టాలను భర్తీ చేసుకోవడానికి, చేసిన అప్పులను తీర్చడానికి నేర ప్రవృత్తి వైపు యువత అడుగులు వేసి దొంగతనాలకు, ఇతర నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. బెట్టింగ్ అనేది పెనుభూతం లాంటిదని, ఆశ చూపి అధ:పాతాళానికి నెట్టి వేస్తుందని యువత దానికి బలికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకుని అనేక మంది సూసైడ్ చేసు కుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రవర్తనను నిరంతరం గమనిస్తూ ఉండాలన్నారు. బెట్టింగులకు పాల్పడుతున్నట్లయితే వారికి నచ్చచెప్పి ఆ ఊబిలో నుండి బయటకు తీసుకురావాలన్నారు. ఆన్ లైన్, అఫ్ లైన్ ద్వారా బెట్టింగ్ కు పాల్పడినా, గుంపులు గుంపులుగా కూర్చుని సెల్ చూసూ బెటింగ్ వేస్తున్నటు ఆనుమానం కలిగిన వారిపై చర్యలు తప్పవన్నారు. ఎక్కడైనా ఎవరైనా బెట్టింగులను నిర్వహించినా, అమాయకులను, యువతను బెట్టింగ్ ఊబిలోకి లాగాలని ప్రయత్నించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యం గా ఉంచుతామని ఆయన తెలిపారు.

## శిక్షించాల్సిన చోటే శిక్షణ,,,

**(మొదటి పేజీ తరువాయి)**చెరువులో కాలేజీలు కట్టి రెండు దశాబ్దాలుగా తన హవా కొనసాగిస్తూ ఆ కాలేజీని డీమ్డ్ యూనివర్సిటీ కూడా చేయించుకున్న దాని యాజమాన్యం పుష్ప స్టయిల్లో గడ్డం కింద చెయ్యెట్టి తగ్గేదేలే అంటే డైలాగ్ సెట్టవుతాదిగానీ, న్యాయమూర్తి హోదా కలిగిన అధికారులు వాళ్ల కొమ్ముగాస్తూ తప్పు మీద తప్పు చేస్తూ తగ్గేదేలే అంటూ తమకిచ్చిన అధికారాన్ని తాకట్టు పెడితే సెట్టవదు సరికదా సీటు కిందకు నీళ్లొస్తాయనే విషయాన్నే పట్టించుకోవడం లేదు.

**తప్పుడు పనులకు అండగా తప్పు మీద తప్పు**

అన్నమాచార్య యూనివర్సిటీ విషయంలో రెవెన్యూ అధికారులు కింద నుంచి పైదాకా తప్పు మీద తప్పు చేస్తూనే పోతున్నారు. ఐఏఎస్ ఆఫీసర్లు అయిన సబ్ కలెక్టర్, కలెక్టర్ కూడా ఇందుకు మినహాయింపు కాదు. ఎలాగో చూద్దాం. ప్రత్యేకించి ఐఏఎస్ ఆఫీసర్లకు 82 పేజీల ప్రవర్తనా నియమావళి (ది ఆల్ ఇండియా సర్వీసెస్ (కండక్ట్) రూల్స్) ఉంది. అందులో రెండో పేజీలో ఉన్న మూడో నెంబర్లో మొదటి పాయింటే ఉన్నత నైతిక ప్రమాణాలు (హై ఎథికల్ స్టాండర్డ్స్) పాటించాలని ఉంది. కానీ అన్నమాచార్య యూనివర్సిటీ విషయంలో వీళ్లిద్దరూ కూడా కనీస నైతిక ప్రమాణాలు పాటించలేదు. ఎందుకంటే ఆ యూనివర్సిటీ చెరువులో ఉందని, చర్యలు తీసుకోవాలని వీళ్లిద్దరికీ ఫిర్యాదులు వెళ్లాయి. వాటిని మర్చిపోవడానికి అవి మామూలు ఫిర్యాదులు కాదు. వాటి తీవ్రత ఏంటో చూద్దాం.

**కంప్లయింట్ చేస్తే లాయర్లపై కేసు కట్టించారు**

అన్నమాచార్య యూనివర్సిటీ తాళ్లపాక చెరువులో ఉందని ఆధారాలు జత చేస్తూ సబ్ కలెక్టరుకు ఫిర్యాదు చేసిన ఇద్దరు లాయర్లపై ఆమె తప్పుడు కేసు కట్టించింది. ప్రజాప్రయోజనాల రీత్యా తాము ఫిర్యాదు చేస్తే ఆమె కబ్జాదారులతో కుమ్మక్కై అధికార దుర్వినియోగంతో ఇలా చేసిందని, ఈ కేసు కొట్టేస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ లాయర్లు హైకోర్టులో పిటిషన్ వేశారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకూ ఈ కేసు విషయంలో ఎలాంటి చర్యలూ తీసుకోవద్దని హైకోర్టు ఆర్డర్ ఇచ్చింది. ఒక ఐఏఎస్ ఆఫీసరుగా ఉంటూ కబ్జాదారుల తో కుమ్మక్కై తప్పుడు కేసు కట్టించినందుకు అమెపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, న్యాయవాది వృత్తిలో నీతి నిజాయితీలతో బతుకుతున్న తమ పరువుకు భంగం కలిగించినందుకు పరువునష్ట పరిహారం చెల్లించాలని మరో కేసు వేయడానికి కూడా వాళ్లు సిద్ధంగా ఉన్నారు. రాజీ ప్రయత్నాలు చేసినా పెద్దలతో కూడా తాము ఈ విషయం స్పష్టం చేశామని ఆ లాయర్లు చెబుతున్నారు. అంతేకాకుండా అధికారపార్టీ అనుబంధ విభాగమైన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఆ యూనివర్సిటీ కబ్జాలపై కలెక్టరుకు ఫిర్యాదు చేస్తే విచారించి నివేదిక ఇవ్వాలని ఆయన ఆమెకే బాధ్యతలు అప్పగించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆమె ఎలా ఆ విషయాన్ని మర్చిపోగలదు.

**గ్రీన్ ట్రిబ్యునల్ సెక్షన్ కింద కలెక్టరుకు లీగల్ నోటీసు**

ఆ యూనివర్సిటీ యాజమాన్యం అన్నమాచార్యులవారు ఆడిపాడిన తాళ్లపాక చెరువును కబ్జా చేసిందని, రెండు నెలల్లోపు కబ్జాలను తొలగించకపోతే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేస్తామని ఒక సీనియర్ జర్నలిస్టు కలెక్టరుకు లీగల్ నోటీసు కూడా పంపారు. అంతేగాకుండా ఆ యూనివర్సిటీ చెరువులో ఉందని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఒక లాయర్ ప్రధానమంత్రికి ఫిర్యాదు చేస్తే అది అక్కడి నుంచి ముఖ్యమంత్రి కార్యాలయానికి, అక్కడి నుంచి కలెక్టరుకు వచ్చి చేరింది. మీ ఫిర్యాదును కలెక్టరు చూశారని, మీతో మాట్లాడతారని కూడా ఆ లాయరుకు సమాచారం వచ్చింది. ఇంకా మాట్లాడలేదు. ఇలాంటి పరిస్థితుల్లో అంటే ఏ యూనివర్సిటీ మీద అయితే పెద్ద పెద్ద ఫిర్యాదులు ఉన్నాయో అదే యూనివర్సిటీలో సబ్ కలెక్టర్, కలెక్టర్ రెవెన్యూ ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం అనేది ఉన్నత నైతిక ప్రమాణాలు పాటించినట్లు ఎలా అవుతుంది?. పాటించనప్పుడు శిక్షార్హులు అవుతారు కదా?. ఇంత రిస్క్ తీసుకుని మరీ ఆ యూనివర్సిటీకి ఎందుకు సపోర్టు చేస్తున్నారో అని ప్రజలు విమర్శిస్తున్నారు.

**తహసీల్దారు నోటీసులు ఏమయ్యాయి?**

ఆ యూనివర్సిటీకి హైవే రోడ్డు నుంచి వేసుకున్న నాలుగు వరుసల సిమెంట్ రోడ్డు చెరువు స్థలం కబ్జా చేసి వేశారని, తొలగించకపోతే చర్యలు తీసుకుంటామని రాజంపేట తహసీల్దారు ఒకటికి రెండు నోటీసులు ఇచ్చి ఉన్నారు. కానీ ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఆ నోటీసు విషయం ఏమైందని అడగాల్సిన ఉన్నతాధికారులు దాన్ని వదిలేయడమే కాకుండా రెవెన్యూ యంత్రాంగం అంతా అదే రోడ్డులో పయనించేలా వ్యూహరచన చేశారు. ఇది ఏ స్థాయి నైతిక విలువో ప్రభుత్వం, ఎన్డీయే కూటమి జిల్లా నాయకులు ఆలోచించాలి. భూకబ్జాలపై రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉంది. భూకబ్జా లు చేసినోళ్లకు కనీసం పదేళ్లు శిక్ష పడాలని చుట్టా సవరణ కూడా చేసింది. అంటే బెయిలు కూడా రాకూడదనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. అయితే ఇక్కడి ఐఏఎస్ అధికారులు సైతం ఆ యూనివర్సిటీ యాజమాన్యం కబ్జాలకు కొమ్ము కాసేలా వ్యవహారం నడుస్తున్నట్లు ప్రజలు కోడై కూస్తుండడం విశేషం.

MAHATHI COLLEGE for Innovative Learning

**MAHATHI COLLEGE OF PHARMACY**
AUTONOMOUS
C.T.M,CROSS ROADS,NEAR MADANAPALLE ROAD
RAILWAY STATION
MADANAPALLE,ANNAMAYYA DISTRICT, ANDHRA PRADESH-517319

***FACULTY RECRUITMENT***

applicatins are invited for the post of professors,Associate professors and Assistant Professors in the following Disciplines.

1.Pharmacology
2.Pharmaceutices
3.Pharmacognosy
4.Pharmaceutical Chemistry
5.Pharmacy Practice/Pharm.D
6.Pharmaceutical Analysis
7.Pharmaceutical Bio-Technology

Eligible and Interested Candididates may forward their resume to **mahathicollageofpharmacy@gmail.com** Along with Xerox copies of all testimonials with passport size photograph

salary Qualification and Experience as per PCI norms

**PRINCIPAL**

## ఏపీ సైన్స్ సిటీ సీఈవోగా కేశినేని వెంకటేశ్వర్లు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజవర్గానికి చెందినటీడీపీయువనేతకేశినేని వెంకటేశ్వర్లుకి ఏపీ సైన్స్ సిటీ సీఈఓ పదవి వరించడం అభినందనీయం అని సిబిఎన్ ట్రస్ట్ చైర్మెన్ జి.అభినేత్రతెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ స్థాయి నుండి టి ఎన్ ఎస్ ఎఫ్, తెలుగుయువనేతగావివిధస్థాయిలో పని చేసి, ఐటీ ప్రొఫెషన్ ని సైతం వదులుకొని పార్టీకోసంకృషిచేసినకేశినేని వెంక టేశ్వర్లు ఏపీసైన్స్‌సిటీ సీఈఓగా ప్రమా ణస్వీకారం చేసిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వకఅభినందనలు తెలియజేసారు.

# నోటి ఆరోగ్యమే సంపూర్ణ ఆరోగ్యం

– దంత వైద్యులు డాక్టర్ దుర్గాదేవి వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నోటి ఆరోగ్యం మరియు పరిశుభ్రత,నోటి ద్వారా వచ్చే వ్యాధులు, తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా దంత వైద్యులు డాక్టర్ దుర్గాదేవి మాట్లాడుతూ మన శరీరాలను ఆరోగ్యంగా ఉంచుకోవడంలో మన నోటి ఆరోగ్యం భారీ పాత్ర పోషిస్తుంది. మనం ఏది తిన్నా అది మన నోటి ద్వారా మన శరీరానికి చేరుతుంది.అందువల్ల,మన నోటిలో ఏదైనా ఇన్ఫెక్షన్ లేదా వ్యాధి ఉంటే,మన నోటి ద్వారా మన శరీరంలోకి ప్రవేశించే ఆహారం కూడా కలుషితమవుతుంది,ఇది అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందన్నారు.దంతాలు మరియు నోటిని క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవడం వల్ల అనేక వ్యాధులు మరియు సమస్యల నుండి మనల్ని కాపాడుతుందని,అందువల్ల మీ దంతాలను క్రమం తప్పకుండా మృధువైన బ్రష్‌తో రోజుకు కనీసం రెండుసార్లు శుభ్రం చేసుకోవాలని,పాన్ మసాలా,పొగాకు మరియు 'గుట్కా' వినియోగాన్ని నివారించాలని కనీసం సంవత్సరానికి ఒకసారి దంత వైద్యుల దగ్గర మీ నోటిని తనిఖీ చేసుకోవాలని తద్వారా దంతాలలో లేదా నోటిలో ఏదైనా సమస్య ఉంటే,దానిని ముందుగానే గుర్తించి చికిత్స చేయవచ్చు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్,డాక్టర్ ఆరిఫుల్లా,ఆసుపత్రి సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# కేజీబీవీల్లో ప్రవేశాలకు ఇలా దరఖాస్తు చేద్దాం



**రాయచోటి,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని 352 కేజీబీవీల్లో 2025 – 26 విద్యా సంవత్సరానికి గానూ 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు ఆన్ లైన్ దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ ( బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, బి.పి.ఎల్. బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎలా దరఖాస్తు చేయాలి : గూగూల్ ఓపెన్ చేసి apkgbv.apcfss.in అని టైప్ చేయాల్సి చేరబోయే తరగతి వారీగా (6వ తరగతి విడిగాబీ 7,8,9,10 విడిగాబీ 11 విడిగా, 12 విడిగా) అప్లికేషన్ ఫారం లాగిన్ అవ్వాలి. లాగిన్ పై విద్యార్థిని ఆధార్ నంబర్, పుట్టిన తేదీ ఎంటర్ చేసి క్యాప్చా టైప్ చేయాలి.అప్లికేషన్ ఓపెన్ అవుతుంది. ఒక్కసారి ఆధార్ నమోదు చేసిన తర్వాత కొత్త అప్లికేషన్ పెట్టుకోవడానికి వీలుకాదు.విద్యార్థికి కావలసిన తరగతిని ఎంపిక చేయాలి.

**దరఖాస్తుకు సిద్ధం చేసుకోవాల్సిన వివరాలు:** 1) విద్యార్థి ఆధార్ నంబర్2) తల్లి, తండ్రి లేదా సంరక్షకులు ఆధార్ నంబర్3) ఫోన్ నంబర్ నంబర్
4) క్యాస్ట్ సర్టిఫికెట్ ఇన్కమ్ సర్టిఫికెట్5) రేషన్ కార్డు చైల్డ్ ఇన్ఫో నంబర్ (ప్రస్తుతం చదువుతున్న పాఠశాల హెచ్ఎం దగ్గర తీసుకోవాలి)

నమోదు చేయాల్సిన వివరాలు : లాగిన్ ఓపెన్ అయిన తర్వాత మీరు చేరాల్సిన తరగతి జాగ్రత్తగా సరిచూసుకోవాలి ఆధార్ నంబరు టైప్ చేయాలి.

విద్యార్థిని పేరు, ఇంటి పేరు, తల్లి లేదా తండ్రి ఫోన్ నంబరు, చైల్డ్ ఇన్ఫో నంబర్ , పిన్ కోడ్. తండ్రి పేరు, ఆధార్ నంబర్. తల్లి పేరు, ఆధార్ నంబర్,తల్లి లేదా తండ్రి లేదా సంరక్షకుల వృత్తి ,వార్షిక ఆదాయం, రేషన్ కార్డు నంబర్,కులం, ఉపకులం,మతం,పూర్తి చిరునామా,విద్యార్థిని గత రెండేళ్ల చదువు వివరాలు,చేరాలనుకుంటున్న కేజీబీవీ వివరాలు ఎంపిక చేసుకోవాలి,3.5 సెం.మీ (వెడల్పు), 4.5 సెం.మీ (పొడవు) తో విద్యార్థిని పాస్ పోర్టు సైజ్ ఫొటో అప్ లోడ్ చేయాలి.డిక్లరేషన్ టిక్ పెట్టి ఒకసారి ప్రివ్యూ ఫారం క్షుణ్ణంగా చూసుకొని సబ్మిట్ చేయాలి.దరఖాస్తు చేసుకోవడం రానివారు స్థానిక నెట్ సెంటర్ లేదా దగ్గర్లో ఉన్న కేజీబీవీ ప్రిన్సిపాల్ ను సంప్రదించి అప్లయ్ చేసుకోవచ్చు.దరఖాస్తు చేసుకున్న తర్వాత ఏవైనా సందేహాలు వస్తే kgbv.samagra@gmail.com కు మెయిల్ చేయగలరు.రెండు రోజుల్లో అదే మెయిల్ కు రిప్లయ్ ఇవ్వడం జరుగుతుంది. ఏవైనా సమస్యలు, సందేహాలకు 70751 59996, 70750 39990 ఈ నంబర్లు సంప్రదించవచ్చు.





# బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా నాగమల్లిరెడ్డి





**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా అడ్వకేట్ నాగ మల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం సీనియర్ అడ్వకేట్లు హసన్ వల్లి, సిద్ద లింగారెడ్డిలా ఆధ్వర్యంలో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడుగా నాగమల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా వెంకటరమణ, జనరల్ సెక్రెటరీగా గఫార్ సాహెబ్, జాయింట్ సెక్రటరీగా శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని కోర్టు అడ్వకేట్లు, సిబ్బంది శుభాకాంక్షలు తెలుపగా వారు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# వక్స్ చట్ట సవరణను నిరసిద్దాం - రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం

– సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** లౌకిక విలువలను, మైనారిటీల హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణలను నిరసించండి అని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు.శుక్రవారం లౌకిక విలువలను,మైనారిటీల హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణలను నిరసించండి,వక్స్ చట్ట సవరణను నిరసిద్దాం – రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం అంటూ సిపిఎం ముద్రించిన కరపత్రాలు విస్తృతంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన హిందూత్వ మతోన్మాద ఎజెండా అమలులో భాగంగా ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ అనేక దాడులు చేస్తున్నదన్నారు.లవ్ జిహాద్,ఘర్వాపసీ,కామన్ సివిల్ కోడ్,మసీదుల విధ్వంసం,మూక హత్యలతో హిందుత్వ శక్తులు తలపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వక్ఫ్ సవరణ చట్టం ద్వారా ముస్లింలు ధార్మిక,సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చట్టం ఆస్తుల కబ్జా చేయడానికి తప్ప,వక్స్ ఆస్తులు అభివృద్ధికి కాదన్నారు.దుర్మార్గమైన సవరణలు చేస్తూ ముస్లిం ప్రజల ఆస్తులపై యుద్ధం ప్రకటించే ఈ బిల్లును లౌకిక పార్టీలుగా చెప్పుకునే టిడిపి, జనసేనతో సహా మరికొన్ని పార్టీలు తమ స్వార్ధ ప్రయోజనాలకై బలపరచడంతో పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదం పొందిందని వివరించారు.టిడిపి,జనసేనల వైఖరి లౌకికత్వానికి విఘాతం కలిగించాయని ఆవేదనవ్యక్తంచేశారు.సిపిఎంసహాప్రతిపక్షాలుఈబిల్లును పార్లమెంటులో గట్టిగా ఎదుర్కొన్నాయని తెలిపారు.ఒకసారి వక్ఫ్ చేయబడిన ఆస్తులు శాశ్వతంగా వక్ఫ్ ఆస్తులుగా ఉంటాయని వాటి స్వభావాన్ని మార్చే అధికారం ఎవరికి లేదనే సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా, భారతరాజ్యాంగంలోని25, 29, 30 తదితర నిబంధనకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడిందని అన్నారు.లక్షల ఎకరాల వక్ఫ్ ఆస్తులు కొల్లగొట్టబడతాయని,ఇతర మతాలవారు వక్స్ బోర్డుల్లో సభ్యుల్లో చేర్చి వాటినివివాదాస్పదంచేసేకుట్ర ఈ సవరణ బిల్లులో ఉన్నదని అన్నారు. భారతప్రజలను మతపరంగా విభజించే కుట్రలో భాగంగా చేయబడిన వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకించాలని, ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

# వేల్పుల వెంకటేష్ ను పరామర్శించిన శ్రీరామ్ చినబాబు

– కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ ఆదుకుంటుందని భరోసా

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లిలో ఆత్మహత్య ప్రయత్నం చేసిన ఐటిడిపి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు,104 బూత్ ఇంచార్జి వేల్పుల వెంకటేష్ ను తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పరామర్శించారు.శుక్రవారం చికిత్స పొందుతున్న ఆసుపత్రి కి చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.అలాగే వారికి ధైర్యం చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన వారికి అన్ని విధాలుగా అండగా వుంటూ ఆదుకోవడం జరుగుతుందన్నారు.వేల్పుల వెంకటేష్ ఆత్మహత్యాయత్నం చేరడం బాధాకారమన్నారు.పార్టీ పెద్దల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు.అలాగే వైద్యులను సంప్రదించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అలాగే మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఈకార్యక్రమంలోరాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు,మాజీ సర్పంచ్ మైనార్టీ నాయకులుఖాదర్‌ఖాన్ పాల్గొన్నారు.





# కూటమి ప్రభుత్వంలో కుంటి బడిన అభివృద్ధి

చంద్రబాబు నాయుడు మాటలు నీటి మూటలు - రాష్ట్ర వైఎస్సార్సీపి బీసీ సెల్ అధికార ప్రతినిధి విజయ భాస్కర్



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కుంటూ పడిందని రాష్ట్ర వైఎస్సార్సీపి బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రాయచోటిని జిల్లా కేంద్రం సాధించుకోవడంలో పార్టీలకు అతీతంగా ఆనాడు ఎంతోమంది నిరాహార దీక్షలైతేనేమి మరెన్నో కార్యక్రమాలు చేసి రాయచోటికి జిల్లా కేంద్రం అవ్వడానికి ఎంతో కృషి చేశారన్నారు. జిల్లా సాధన కమిటీ సభ్యులకు రాష్ట్ర వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైయస్సార్ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ ఫలాలు పేదలకు అందిస్తూ ఉంటే అప్పట్లో ప్రతిపక్ష అయినటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆంధ్ర రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని ఎన్నో తప్పుడు మాటలు చెప్పారన్నారు. కానీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకి అన్ని సంక్షేమ ఫలాలు అందిస్తూ కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించారన్నారు. రాయచోటి అప్పటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రాయచోటికి ఎన్నో వందల కోట్ల రూపాయలు తెచ్చి రాయచోటిని అన్ని రంగుల్లో అభివృద్ధి పథంలో నడిపారన్నారు. నాలుగు మాసాలలోనే పోలీసు పరేడ్ గ్రౌండ్ ను అందంగా తీర్చిదిద్దడంలో శ్రీకాంత్ రెడ్డి కృషి అమోఘం అన్నారు. అంతేకాకుండా పట్టణంలో రూ.2.50 కోట్లతో ఆర్టిసి బస్టాండ్ విస్తరణ, రూ.23 కోట్లతో వంద పడకల ఆసుపత్రి రూ.1.33 కోట్ల నిధులతో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ భవన నిర్మాణాలు, రూ 2.30 కోట్ల నిధులుతో టిటిడి కల్యాణ మండపం, రూ.1కోటి నిధులుతో వైఎస్ఆర్ రైతు బజార్, రూ 1.08 కోట్ల నిధులుతో రాయచోటి ఎంపిడిఓ కార్యాలయ భవనాలు, స్టేట్ గెస్ట్ హౌస్, రూ 98 లక్షలుతో డి.ఎస్పీ కార్యాలయం, రూ.2.40 కోట్లతో మున్సిపల్ సభాభావనం, స్టేడియం పూర్తి కావచ్చిందన్నారు. నగరవనం పూర్తి అయినది నాడు నేడు కింద స్కూళ్ళు, గువ్వల చెరువులో సుందరీకరుణ ఏకోపార్కు, పట్టణ ఆరోగ్య కేంద్రాల 4 భవన నిర్మాణాలు, పట్టణంలో రహదారుల విస్తరణ,డైట్ హాస్టల్ ప్రాంగణంలో రూ 73 లక్షల నిదులుతో మున్సిపల్ పార్క్ నిర్మాణపు పనులు మునిసి పాలిటీలో కోట్ల రూపాయలు వెచ్చించి సిమెంటు రోడ్లు పూర్తిచేసి తదితర అభివృద్ధి పనులు చేశారన్నారు. రూ 16 కోట్లతో పట్టణంలోని ఠాణా నుంచి చెన్నముక్కపల్లె వరకు రహదారి విస్తరణ సుందరీకరణ ,రూ 4.15 కోట్లతో ఎస్ ఎన్ కాలనీ నుంచి గునికుంట్ల రింగ్ రోడ్డు వరకు రహదారి సుందరీకరణ పనులను, కోట్లాది రూపాయల వ్యయంతో పట్టణంలో రహదారుల నిర్మాణాలకు శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషి ఆమోఘమన్నారు. కలెక్టరేట్ కు ఎదురుగా 102 అడుగుల జాతీయ జెండా, పట్టణంలోని నాలుగు వరుసల జాతీయ రహదారిలో మహాత్మాగాంధీ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, అబ్దుల్ కలాం జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటు, నాలుగు వరుసల జాతీయ రహదారిపై ఎల్ఈడి స్ట్రీట్ లైట్ల ఏర్పాటుతో పట్టణానికి నూతన శోభను తేవడంలో శ్రీకాంత్ రెడ్డి కృషి ఎనలేనిదన్నారు. ఇకనైనా స్థానిక నాయకులు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి రాజకీయంగా కాకుండా ఈ ప్రాంత వాసిగా ఆలోచించి రాయచోటిని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాడానికి మనసుపెట్టి పర్మనెంట్ కలెక్టర్ భవనము ఎస్పీ కార్యాలయాలు మిగతా ఆఫీసులన్నీ కూడా సొంత భవనాలు నిర్మించితే బాగుంటుందన్నారు. రాయచోటిలోఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగకపోగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా నిర్వీర్యం అయిపోయినదన్నారు. దానివల్ల మిగతా వ్యాపారాలు కూడా పూర్తిగా సన్నగిల్లిపోయాయి అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు శంకర్ యాదవ్. బుజ్జిబాబు. నవాజ్‌భాష(క్రిష్) యూసుఫ్ భాష. పలువురు పాల్గొన్నారు.

# నల్లారి కుటుంబం ప్రజాసేవకే అంకితం

- జేఎన్టీయూ కళాశాల విశ్వవిద్యాలయానికి కృషి ఎమ్మెల్యే నల్లారి



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కలికిరి మా కుటుంబం ప్రజాసేవకే అంకితం నల్లారి కుటుంబం ప్రజాసేవకే అంకితమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలికిరి జేఎన్టీయూ కళాశాలలో జరిగిన సమావేశంలో ఆధ్యాపకుల పిలుపు మేరకు ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ తండ్రి నల్లారి అమర్నాథరెడ్డి మంత్రి హోదాలో మరణించే నాటికి తనకు 21 సంవత్సరాల అని అన్నారు. అప్పట్లో తానే పోటీలో ఉండాల్సి రాగా వయస్సు లేదని తమ అన్నను బలవంతంగా మా అమ్మగారు నేను కలిసి బలవంతంగా రాజకీయాల్లోకి తీసుకొచ్చామని ఆయన గుర్తు చేశారు. ఇలా మా తండ్రి ముఖ్యమంత్రి అవ్వాల్సిన రోజుల్లో ఆయన మరణించడంతో మా అన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి 50 ఏళ్లకే ముఖ్యమంత్రి అయ్యి రాష్ట్రానికి సేవ చేశారని గుర్తు చేశారు. మా అన్న కిరణ్ కుమార్ రెడ్డి హయంలో కలికిరిలో జేఎన్టీయూ స్థాపించగా ఆయన దిగిపోయేనాటికి నిర్మాణాలన్నీ అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. అప్పట్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగా తమకు ఆయనకు సంబంధం లేకపోయినా కూడా చంద్రబాబు నాయుడు సహకారంతోనే జేఎన్టీయూ కళాశాల పూర్తి చేసి ప్రారంభించామనే ఆయన చెప్పుకొచ్చారు. 2024 అనంతరం అదే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రావడంతో తాను ఎమ్మెల్యేగా గెలవడం జరిగిపోయిందని ఆయన అన్నారు భవిష్యత్తులో మదనపల్లె జిల్లా కాబోతుందని, ఈ క్రమంలో కలికిరి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలను యూనివర్సిటీగా మార్చాల్సిందిగా అసెంబ్లీలో గట్టిగా వినిపించానని ఆయన అన్నారు. ఇదే విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి పరిస్థితులు వివరించామని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. ఇదే జరిగితే జిల్లాలో జేఎన్టీయూ యూనివర్సిటీ ఉన్న కలికిరికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇదంతా దేవుడు నిర్ణయించిన సృష్టిగా ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు దేవుడు రాసిపెట్టినట్టు విధంగానే తమ కుటుంబం ప్రజాసేవకే అంకితం అయిందని ఆయన వివరించారు.

# 8న డిడిఆర్‌సి సమావేశం

- జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 8న నిర్వహించబోయే డిడిఆర్‌సి సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఈ నెల 8న అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో జరగబోయే డిడిఆర్సి (డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ రివ్యూ కమిటీ) సమావేశంపై జిల్లా అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులందరూ వారి శాఖలకు సంబంధించిన పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై సిపిఓ కి అందించిన సమగ్ర నివేదికలను క్లుప్తంగా సులభంగా అర్థం చేసుకునే విధంగా మార్పులు చేసి అందజేయాలన్నారు. వివిధ శాఖల నుంచి వచ్చిన నోట్సు సమీక్షించిన అనంతరం తయారు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను జిల్లా ఇన్చార్జి మంత్రికి వివరించేందుకు అనుకూలంగా తయారు చేయాలని సిపిఓను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి దుప్పట్లు పంపిణీ



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో కృష్ణ హాస్పిటల్ ఎండి డాక్టర్ ఉషారాణి ఆర్థిక సహాయంతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి కోసం 30 దుప్పట్లను ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్‌కుశుక్రవారంనాడు అందజేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ శివారెడ్డి తెలిపారు. అనంతరం దాత కృష్ణ హాస్పిటల్ ఎండి డాక్టర్ ఉషా రాణి మాట్లాడుతూ నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందే పేషంట్స్ ల కోసం 30 దుప్పట్లనుఅందజేసినందుకుచాలా సంతోషంగాఉందన్నారు. అలాగేరాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. జి.ఎం.టి.కో ఆర్డినేటర్ లయన్ పి.ఎస్.హరి నాథ్‌రెడ్డి,జోన్‌చైర్మన్‌లయన్‌షేక్ మహమ్మద్, డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర, కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్, లయన్ డాక్టర్ మహేశ్వర్ రాజు,హెడ్ నర్స్ పద్మావతి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సేవ కేంద్రం సిబ్బందికి సమీక్ష సమావేశం

**పీలేరు మేజర్ న్యూస్ :** ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పీలేరు, కే.వీ.పల్లి, కలకడ మండల రైతు సేవ కేంద్రం సిబ్బందికి సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాయచోటి శ్రీ బి.చంద్ర నాయక్ రైతులకు 50% రాయితీపై పవర్ స్ప్రేయర్ అందజేశారు. అలాగే రైతు విశిష్ట సంఖ్య ప్రాముఖ్యతను వివరించారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది అందరూ రైతులకు విశిష్ట సంఖ్య గురించి వివరించి రైతులందరికీ కచ్చితంగా రిజిస్ట్రేషన్ చేయాలని లేకపోతే వారికి పీఎం కిసాన్ గాని, ఏ ప్రభుత్వ పథకం కానీ వర్తించదని తెలియజేసి రైతులను రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. అలాగే వ్యవసాయ శాఖలో ఉన్న వివిధ పథకాల గురించి సమీక్షించి వారికి తగిన సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వై.వి రమణరావు ,జిల్లా వ్యవసాయ కార్యాలయ ఎ ఓ రమేష్ రాజు, టెక్నికల్ ఏవో కరుణాకర్ రెడ్డి ,కేవీ పల్లి ఏ.ఓ శ్రావణి, కలకడ ఏఓలావణ్య ,ఏఈఓలు జోష్ణ , ఇంద్ర, నజీర్ రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# ఒంటిమిట్ట మండల అభివృద్ధికి ప్రభుత్వం నుండి తమ వంతుగా కృషి చేయాలి





**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మేడ. విజయ శేఖర్ రెడ్డి ఒంటిమిట్ట మండల అభివృద్ధిపై ఒంటిమిట్ట మండల ఎంపిటిసి లతో కలిసి కడప జిల్లా పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డిని శుక్రవారం కలవడం జరిగింది. ముందుగా వారు శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం విజయ శేఖర్ రెడ్డి ఆయనతో మాట్లాడుతూ ఒంటిమిట్ట మండల అభివృద్ధికి తమ వంతుగా ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ మరింత బలపడేందుకు ఒంటిమిట్ట మండలం తరపున తమ వంతుగా తనకు కృషి చేస్తామని తెలియజేశాడు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రవేశపెడుతున్న పథకాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నాయకులు పార్టీ విడిచిపెట్టి సైకిల్ ఎక్కుతున్నారని ఈ సన్నివేశం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడు తున్నారని దానిని గమనించి ఒంటిమిట్ట అభివృద్ధికి తమ వంతుగా కృషి చేయాలని శ్రీనివాస్ రెడ్డిని కోరడం జరిగింది. అనంతరం కడప పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒంటిమిట్ట మండల నాయకులను ఎంపీటీసీలను శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమనాయకులుకార్యకర్తలుఒంటిమిట్టప్రజలుఅందుబాటులో ఉంటా మనిశ్రీనివాసులరెడ్డికితెలిపారు. కార్యక్రమంలో నల్లగొండ .సుబ్బారెడ్డి, నేలటూరి.మధుసూదన్‌రెడ్డి,సుంకేసుల.భాష,తులసి. దిలీప్, వెంకటేశు , వినోద్ రెడ్డి, దత్తాత్రేయులు, సీనియర్ నాయకులు ఉన్నారు.

# ఘనంగా గ్యారంపల్లి మండల పరిషత్ పాఠశాల వార్షికోత్సవం




**కె.వి.పల్లి మేజర్ న్యూస్ :** స్థానిక మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జి. కొత్తపల్లి నందు ఘనంగా పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి ఏటా పాఠశాలలో పిల్లల నమోదు పెంచుకుంటూ నిరంతరం పిల్లల అభివృద్ధి కొరకు పాఠశాలను అన్ని విధాల అబివృద్ది చేసుకుంటూ ప్రభుత్వం నిర్వహించేటటువంటి అన్ని కార్యక్రమాలు కూడా పాఠశాలల్లో నిర్వహిస్తూ ఉన్నారు. అలాగే ఆటల యందు పాటల యందు చక్కగా రాణిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో చక్కగా నిర్వహించడం జరుగుతూ ఉన్నది. ప్రతి ఏటా బాలానందం చిన్న పిల్లల రేడియో కార్యక్రమం కూడా నిర్వహిస్తూ ఉన్నారు. కోలాటం చెక్కభజన లాంటి కార్యక్రమాలు కూడా ఎంతో చక్కగా పిల్లలకు నేర్పిస్తూ ప్రదర్శించడం జరుగుతోంది. మండల విద్యాశాఖ అధికారి రెడ్డి భాష,ఎంపీటీసీ సూర్యనారాయణ రెడ్డి, ముఖ్యఅతిథిగా కార్యక్రమానికి విచ్చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు పిల్లల్లో నిరంతరం సామర్థ్యాలు పెంపొందించడం కొరకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయం అని కొనియాడారు. ప్రాథమిక పాఠశాలలో ఇంత స్థాయిలో పాఠశాల వార్షికోత్సవం నిర్వహించడం చాలా గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్యారంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.చంద్రశేఖర్, ఉపాధ్యాయులు బి.నాగమ్మ ,బేబీ ప్రసన్న లక్ష్మి పాఠశాల కమిటీ ఛైర్మన్ మహేశ్వరీ,తల్లి తండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం దాతలు సూర్య నారాయణ రెడ్డి, ఎల్లారెడ్డి పాఠశాల ప్రారంభ సమయంలో పదివేల రూపాయలు విలువ కలిగినటువంటి రాత పుస్తకాలు, పలకలు, పెన్నులు ఇవ్వడం అభినందనీయమని కొనియాడడం జరిగింది.

# మిట్స్ కళాశాలలో ఎన్‌సిసి ఎయిర్ వింగ్ తనిఖీ

– ముఖ్య అతిథిగా హాజరైన గ్రూప్ కెప్టెన్ ఆర్.జే.ఆత్రే





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఇంజినీరింగ్ (మిట్స్ కళాశాల)లో శుక్రవారం ఎన్.సి.సి ఎయిర్ వింగ్ తనిఖీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రూప్ కెప్టెన్ ఆర్.జే.ఆత్రే కమాండింగ్ ఆఫీసర్ 11(ఏ) (టెక్) ఎన్.సి.సి మరియు మాస్టర్ వారెంట్ ఆఫీసర్ ఎల్.సంతోష్ కుమార్,తిరుపతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.జే ఆత్రే మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద యూనీఫాం యువజన దళంగా ఎన్సీసీ ప్రసిద్ధి పొందిందని,రేపటి పౌరుల్లో క్రమశిక్షణ,సేవాభావం ,దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఎన్సీసీ ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు.ఆధునిక విద్యా వ్యవస్థలో ప్రతి విద్యార్థి ఎన్సీసీ చోటు కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందని,ఎన్సీసీ క్యాడెట్ వారానికి కనీసం నాలుగు గంటల చొప్పున సమయం కేటాయిం చాల్సి ఉంటుందన్నారు.పైచదువులకు వెళ్లేందుకు కూడా ఎన్సీసీ ధ్రువపత్రాలు ఉపయోగపడే తీరుపై విద్యార్థులకుఅవగాహన కల్పించారు. ఎన్సీసీలో శిక్షణ అనంతరం అందించే ఏ,బీ,సీ సర్టిఫికెట్లు విద్యార్థుల ఉన్నత విద్య,ఉద్యోగాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయనిఎంసెట్,ఈసెట్,ఐసెట్,ఎడ్సెట్, పాలిటెక్నిక్, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే కౌన్సెలింగ్లో ఎన్సీసీ సర్టిఫికెట్లు కలిగిన వారిని ప్రత్యేక కేటగిరీగా పరిగణించి సీట్లు కేటాయిస్తారన్నారు.సీ సర్టిఫికెట్ పొందిన అభ్యర్థులకు ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఆర్మీలో అవకాశం కల్పిస్తారని,ఎన్సీసీ ఏ,బీ,సీ సర్టిఫికెట్లు కలిగిన వారికి పోలీస్ నియామక పరీక్షల్లో అదనంగా మార్కులు కేటాయిసారని, వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలు,నిఘా, భద్రత, సెక్యూరిటీ ఉద్యోగాల్లో వీరికి ప్రాధాన్యం లభిస్తుందన్నారు.క్యాడెట్స్ వీటిపై అవగాహన పెంచుకోవాలన్నారు.కళాశాలలోని మెకానికల్ మరియు ఎలక్ట్రానిక్స్‌విభాగాలలో ఎయిర్ ఫోర్సుకు ఉపయోగపడే పరికరాలను తనిఖీచేయడంజరిగిందికళాశాలప్రిన్సిపాల్‌డాక్టర్‌సి.యువరాజ్, ఎన్.సి.సిలెఫ్టినెంట్‌డాక్టర్‌నవీన్‌కుమార్ ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు



**రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ :** గురువారం నాడు కురిసిన అకాల వర్షాలు ,బలమైన గాలులకు రైల్వేకోడూరు మండలం లోని అనంతరాజుపేట, బొజ్జవారిపల్లె, రాఘవరాజపురం, ఉర్లగొట్టుపోడు, బయన పల్లి, కెసి అగ్రహారం ఉప్పరపల్లి గ్రామాలలో పలు ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. జిల్లా ఉద్యాన అధికారి పి.రవిచంద్రబాబు రైల్వే కోడూరు మండలంలో పలు గ్రామాల్లో దెబ్బతిన్న ఉద్యాన పంటలను సందర్శించి పంట నష్ట వివరాల గురించి మండల ఉద్యాన అధికారి విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి తుది జాబితాను త్వరితగతిన సిద్ధం చేయాలని మండల ఉద్యాన అధికారి, విలేజ్ హార్టికల్చర్ అగ్రికల్చర్ అసిస్టెంట్లను ఆదేశించారు. ప్రాథమిక అంచనా ప్రకారం ప్రధానంగా మండలంలో 52 ఎకరాలలో అరటి పంట నేల రాలింది, తద్వారా 31 మంది ఉద్యాన రైతులకు నష్టం వాటిల్లింది. అదేవిధంగా బంతి పంట 2 ఎకరాలు, తమలపాకుతోట1.30ఎకరాలు దెబ్బతినడం వల్ల ముగ్గురు రైతులు నష్టపోయారు. చిట్వేల్ రైల్వే కోడూరు మండల ఉద్యాన అధికారులు ఎన్.ఆషియా,ఎం.భాస్కర్, విలేజ్ హార్టికల్చర్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పాఠశాలలో శుభదిన్ భోజన్



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం,దలవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో నేడు ఆ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న.. రమణ,దేవి దంపతులు తమ 13వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా..విద్యార్థులకు శుభదిన్ భోజన్ ఏర్పాటు చేశారు. ఉపాధ్యా యుడు రమణ మాట్లాడుతూ గ్రామస్తులు, తల్లిదండ్రులుఇలాతమఇంటిలోఏదయినా శుభకార్యము ఉన్న రోజులలో ఇలా ఏదయినా ఒక వంటకాన్ని పిల్లలకు మధ్యాహ్న భోజ నంలో పాటుగాఅందిస్తేవారుమిక్కలి సంతో షి స్తారు అని మన సంతోషాన్ని నలుగురితో పంచుకోవడమేఅసలైనశుభదినమని అన్నారు.

## కాలేజీల ముందర మాదక ద్రవ్యాలు అమ్మితే కఠిన చర్యలు

ముదివేడు ఎస్.ఐ దిలీప్ కుమార్




**కురబలకోట, మేజర్‌న్యూస్ :** కాలేజీ,స్కూల్స్ పరిసరాలలో మత్తు పదా ర్థాలు, మాదకద్రవ్యాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ముడివేడు ఎస్.ఐ దిలీప్ కుమార్ హెచ్చరిం చారు.శుక్రవారం అంగళ్ళు వద్దగల మిట్స్ ఇంజినీరింగ్ కలేజీ ముందర గల షాపులను మదనపల్లి డి.ఎస్.పి కొండయ్య నాయుడు రూరల్ సీఐతో కలిసి షాపులను తనికీ చేశారు. కాలేజి పరిసర ప్రాంతాలలో స్టూడెంట్స్ కోసం సపరేట్ షాపులను పెట్టుకొని వాటిలో గుట్కా,సిగరెట్, మాదకద్రవ్యాలను అమ్ము తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. షాపులల్లోనే సపరేట్ కోటరీలు ఏర్పాటు చేసి స్టూడెంట్స్ చే గుట్కా,సిగరెట్లు తాగిస్తున్నా రన్నారు.ఈ విషయాలు మాదృష్టికి వచ్చా యన్నారు. చట్ట ప్రకారం పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాలలో ఎక్కడ కానీ ఇటువంటి పొగాకు ఉత్పతులను అమ్మకూడదన్నారు.ఎవరైనా అతిక్రమించి అమ్మితే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరిసర ప్రాంతాల్లోనికొన్నిదుకాణాల్లోపాన్ మసాలా, సిగరెట్‌లను సీజ్ చెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో రూరల్ మరియు ముడివేడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానాలో సాధారణ ప్రసవాలపై అవగాహన



**కలికిరి మేజర్ న్యూస్ :** గర్భిణీ స్త్రీ లకు సాధారణ ప్రసవాలు శ్రేయస్కరం అని ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ వై పవన్ కుమార్,గైనకాలజిస్టు డాక్టర్ ఆశాలత తెలిపారు.శుక్రవారం కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రం లో గర్భిణీలకు సాధారణ ప్రసవాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గర్భిణులకు సాధారణ ప్రసవం జరిగితే రికవరీ తొందరగా ఉంటుందని చెప్పారు. ప్రసవం అయిన మరుసటి రోజే ఇంటికి వెళ్లిపోవచ్చని అన్నారు.సిజెరియన్ అయితే వారం రోజులపాటు ఆసుపత్రి లో ఉండాలని మరియు కోలుకునేందుకు ఎక్కువ సమయం పడుతుందన్నారు.ప్రతి నెల క్రమం తప్పకుండా గైనకాలజిస్ట్ దగ్గర పరీక్షలు చేసుకొని సూచనలను పాటించాలి అని చెప్పారు.నార్మల్ డెలివరీ అయితే పిల్లల్లో రోగ నిరోధక శక్తి కూడా ఎక్కువ ఉంటుందని తెలిపారు.గత నెలలో కలికిరి ఆసుపత్రి లో మొత్తం సాధారణ ప్రసవాలు జరిగాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, గర్భిణీ స్త్రీలు , నర్సులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీరామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

– కన్నుల పండుగలా శ్రీసీతారాముల వారి కళ్యాణం – ముఖ్య అతిథిగా హాజరైన కడప సుధాహర రెడ్డి





**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం,కలిచెర్ల పంచాయతీ, బండకాడపల్లిలో నూతనంగా నిర్మించిన రామాలయం నందు శ్రీసీతాలక్ష్మణ హనుమత్సమేత శ్రీరామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్ర మానికి కడప సుధాహర రెడ్డితోపాటు ఎంపీపీ రమేష్ పూర్ణిచంద్రిక, వైసిపి నాయకులురెడ్డెప్పరెడ్డి,విశ్వనాథ్‌రెడ్డి,సగినాలకేశవ,విశ్వనాథ్ తదితరులు హాజరయ్యారు.ముందుగా సుధహర రెడ్డికి స్వామివారి దర్శన భాగ్యంకల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండకాడపల్లిలో రామాలయం ఎంతో అద్భుతంగా నిర్మించారనికితాబునిచ్చారు.శ్రీరాముడి ఆలయం ఉన్న ప్రతిపల్లె సస్యశ్యామలంగాఉంటుందన్నారు.రాముడుచూపినసన్మార్గంలో ప్రజలంతా నడవాలని ఆయన సూచించారు.అనంతరం ఎంపీపీ రమేష్ పూర్ణిచంద్రిక మాట్లాడుతూ ఏకపత్నివతుడు,చల్లని మనసున్న చక్రవర్తి శ్రీరామచంద్రుడి పాలన నేటి పాలకులకు ఆదర్శ నీయమన్నారు.లోక కళ్యాణార్థంఆనాడుసీతాదేవిని జనకమహారాజు శ్రీరామచంద్ర మూర్తికి ఇచ్చి వివాహం చేశారన్నారు.ఆ శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా వేద పండితుల ఆధ్వర్యంలో జరిగిన శ్రీసీతారాముల వారి కళ్యాణం కన్నుల పండుగలా జరిగింది. అదేవిధంగా నల్లగుట్ల రామిరెడ్డి,రాధమ్మ ఆయన కుమారుడు కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ప్రజలకు రెండు రోజులు పాటు అన్నవితరణ చేశారు.ఈసందర్భంగాబండకాడపల్లిగ్రామస్తులు, యువతమాట్లాడుతూమూడు రోజులు పాటు జరిగిన శ్రీరామచంద్రుడి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికిహాజరైన సుధాహర్ రెడ్డికి ఈ కార్యక్రమాన్ని జయప్రదంచేసినభక్తులు,ప్రజలకుపేరుపేరునాకృతజ్ఞతలు తెలియజేశారు.

## క్యాంటీన్ ప్రారంభించిన రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి బాబు రెడ్డి



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రోగులకు అందుబాటుగా క్యాంటీన్ ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వారి సహకారంతోనిర్వాహకులు జిలాని, షమ ఆధ్వర్యంలో క్యాంటీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ అధికార ప్రతినిధి బాబు రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డా చంద్రశేఖర్, లు ఘనంగా ప్రారంభించారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగులకు, వేడినీరు, ప్రజలకు నాణ్యమైన భోజనము టిఫిన్‌అందించాలని,క్యాంటీన్‌ఆవరణలోపరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్యదర్శి, పీలేరు ఏఎంసీమార్కెట్‌యార్డ్‌చైర్మన్‌పురంరామ్మూర్తి, ఎంప్లాయిస్ యూనియన్ పీలేరు డిపో గౌడ్ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, టిడిపి సీనియర్ నాయకులు జాఫర్ ప్రముఖ నేత పోలిశెట్టి సురేంద్ర, తెలుగు పీలేరు మండల తెలుగు యువతఅధ్యక్షులునల్లారి రియాజ్, బుజ్జు, నౌలాక్, ఇస్మాయిల్, అత్తార్ చాంద్ బాషా, చెన్నారెడ్డి కాలనీ హరి, కాలనీ ఎర్ర సీను, షౌఖత్, చంద్రలేఖ, బాలాజీ, టిడిపి శ్రేణులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా డిఎస్సికి ఆన్ లైన్‌లో ఉచిత శిక్షణ

– దరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తు చేసుకోగలరు – జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి సురేష్

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** మెగా డిఎస్సి కి సిద్ధమవు తున్న అభ్యర్థులకు ఆన్లైన్లో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తు చేసుకోగలరని జిల్లా వెనుకబడిన తరగతులశాఖఅధికారిసురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా డీఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. మెగా డిఎస్సి కి ఆన్లైన్ ద్వారా ఉచిత శిక్షణ పొందేందుకు బీసీ, ఈబీసీ కేటగిరీలకు చెందిన అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. టెట్ అర్హత సాధించిన అభ్యర్థులు సొంత జిల్లాలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన వారు రాయచోటి లోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం నందు దరఖాస్తులు పొంది అక్కడే సమర్పిం చాలన్నారు. ఉచిత ఆన్లైన్ కోచింగ్ ప్రారంభ తేదీ తదితర వివరాలు త్వరలో రాష్ట్ర బీసీ వెల్ఫేర్ అధికారులు తెలియజేస్తారన్నారు. మరిన్ని వివరాలకు రాయచోటిలోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం నందు సంప్రదించాలని తెలిపారు.

## ప్రజా పోరాటాలలో ప్రజలందరూ పాల్గొనాలి..

సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువులో సిపిఐ నాయకులు శుక్రవారం మార్చి 23 నుంచి ఏప్రిల్ 14 వరకు దేశవ్యాప్తంగా ప్రధాని మోడీబిజెపిప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా పోరాట కార్యక్రమాల నునిర్వహించాలని నిరసన చేపట్టారు. కేంద్ర సిపిఐ కమిటీ నిర్ణయించిన ఈ కార్యక్రమంలో భాగంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకురావడం, కార్మిక వ్యతిరేక నాలుగు కోడ్లను తీసుకురావడం అంబానీతో కలిసి ప్రైవేటు విద్యుత్ ఒప్పందాలు చేసుకోవడం వక్ఫ్ బోర్డ్ చట్టంలో మార్పు తీసుకురావడం తదితర ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరే కంగా జరిగే ప్రజా పోరాటాలలో ప్రజలు ఉచితంగా పాల్గొనాలని పిలుపు నిచ్చినారు. అదే విధంగా డీలిమిటేషన్ పేరుతో దక్షిణ భారతదేశ రాష్ట్రాలకు నష్టం చేసే విధంగా నిర్ణయాలు తీసుకుం టున్నారు.ఈ నిర్ణయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మనోహర్ రెడ్డి , రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి , ములకలచెరువు మండల సిపిఐ కార్యదర్శిఆంజనప్ప,సిపిఐమండల నాయకులు నిజాముద్దీన్ , సుబ్బన్న, కౌలు రైతుల సంఘంనాయకులుచౌడప్ప,కళాకారుల సంఘం నాయకులు రెడ్డప్ప , మహిళా సంఘం నాయకురాలులక్ష్మీదేవి,రైతుసంఘం నియో జకవర్గఅధ్యక్షుడురామనాయుడు, పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ వితరణ చేసిన చిన్న గొల్లపల్లి సర్పంచ్

– పని దినాలు నెలలు గడుస్తున్న కూలీలకు అందని వేతనాలు



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లె మండలం చిన్నగొల్లపల్లె గ్రామంలో మహాత్మ గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఆ గ్రామ సర్పంచ్ రామా జయచంద్ర పరిశీలించారు,కూలీలతో మాట్లాడగా వారి సమస్యలను తెలుపుతూ నాలుగు నెలలు గడుస్తున్న ఇంతవరకు వేతనాలు అందలేదని వారి బాధలను సర్పంచ్ కు తెలియజేశారు, గ్రామీణ ప్రజలకు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఎంతోదోహదపడుతుందన్నిఇలాంటి పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని నీరుకారుస్తూన్నారని వెంటనే ఉపాధి కూలీలకు వేతనాలు అందజేయాలి సర్పంచ్ జయచంద్ర డిమాండ్ చేశారు.... అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణి చేశారు.

## వైకాపా పట్టణ కార్యదర్శిగా టి.ఎస్.నూరుల్లా నియామకం

– పార్టీ అభ్యున్నతికి నిర్విరామ కృషి చేస్తానని వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైయస్సార్సీపి అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణ కార్యదర్శిగా టి.ఎస్.నూరుల్లా నియమితులయ్యారు.ఈ మేరకు గురువారం పార్టీ అధిష్టానం నియామకపు ఉత్తర్వులను జారీ చేసింది.ఈ సందర్భంగా శుక్రవారం పలువురు నాయకులు మాట్లాడుతూ వైకాపా ఆవిర్భవించినప్పటి నుండి పార్టీకి వీరవిధేయుడుగా నూరుల్లా పనిచేశారని తెలిపారు. ఆయన కష్టాన్ని గుర్తించి పార్టీ అధిష్టానం తగిన ప్రాధాన్యతనిచ్చిం దన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం టి.ఎస్.నూరుల్లా మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి అధిష్టానం పట్టణ కార్యదర్శిగా ఎంపిక చేయడం ఆనం దంగా ఉందన్నారు.వైఎస్సార్సీపి బలోపేతా నికి నిర్విరామ కృషి చేస్తానని,2029లో మరోమారు సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, మదనపల్లి ఎమ్మెల్యేగా నిస్సార్ అహ్మదును గెలిపించుకునేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. తనకు ఏ పదవి రావడానికి సహకరించిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,నియోజకవర్గం ఇంఛార్జీ నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,ఇతర పార్టీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఇందులో భాగంగానూరుల్లాకుపలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## పక్కాగృహాల లబ్ధిదారుల వివరాలు సేకరించండి



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల ఏడవ తేదీ సోమవారానికి మండలంలో అర్హులైన పక్కాగృహాల లబ్ధిదారుల వివరాలను సర్వే ద్వారా వివరాలు సేకరించి నివేదించాలని తాసిల్దార్‌హరికుమార్, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డిలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్వోలను ఆదేశించారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ మండలంలోని 21 పంచాయతీలలో ఇంటింటి సర్వే నిర్వహించి పక్కా గృహాలు లేని వారు, ఇంటి స్థలాలు లేని వారిని గుర్తించి వారు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈఇంటింటాసర్వే పారదర్శకంగా నిర్వహించాలని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పక్కా గృహం అందించే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడానికి సహకరించాలన్నారు. హౌసింగ్ ఏఈ సుజాత మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే 545 మంది పక్కా గృహాలకు దరఖాస్తులు చేసుకున్నట్లు చెప్పారు. దరఖాస్తు తన అనంతరం పొజిషన్ సర్టిఫికెట్లు అందించడానికి సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు తమ పూర్తి సహకారం అందించాలని సూచించారు. ఈ సదస్సులో మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఆర్థిక ప్రణాళిక సర్వే నిష్పక్షపాతంగా పూర్తి చేయండి

ఏపీఎం గంగాధర్

**తంబళ్లపల్లె ఏప్రిల్ 4 మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక ప్రణాళిక సర్వే నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని ఏపీఎం గంగాధర్ సి ఆర్ పి లకు సూచించారు. శుక్రవారం ఆయన సీఆర్పీలతో మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు తాము పొందిన రుణాల వివరాలు సేకరించాలన్నారు. వారు జీవనోపాధి, ఆదాయాభివృద్ధి, ఇతర అవసరాలకు చేసిన ఖర్చు, ప్రస్తుతం వారు తీసుకున్న రుణాలు గ్రూపు, వివో, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, సిఐఎఫ్, ఉన్నతి రుణాలు ఎందుకు ఉపయోగించారనే వివరాలను కూలంకషంగా నిర్వహించాలన్నారు. ప్రతి ఐదు లేక ఆరు సంఘాలకు ఒక సిఆర్పి ఈ సర్వే లో పాల్గొనాల్సి ఉందన్నారు. భవిష్యత్తులో సంఘ సభ్యులు రుణాలు పొందడానికి ముందస్తు ప్రణాళిక తో రుణాలు పొందాల్సి ఉందన్నారు. ఈ సర్వే వివరాలను సంఘ మిత్రల సహకారంతో త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసిలు రమణ, కత్తి నరసింహులు, ఆదిలక్ష్మి, మండలంలోని సి ఆర్ పి లు, సంఘమిత్రలు, వివో సభ్యులు పాల్గొన్నారు..



## హైవే రోడ్డుకు ఇరువైపులా పరిశుభ్ర పనులు




**సిద్ధవటం మేజర్ న్యూస్:** కోదండ రాముని బ్రహ్మోత్సవాలు సందర్భంగా పారిశుద్ధ పనులు రెండవ రోజు వేగవంతంగా కొనసాగుతున్నాయి మండలంలోని జేఎంజే కాలేజీ సమీపము నుండి ఒంటిమిట్ట వరకు నేషనల్ హైవే రోడ్డుకి ఇరు వైపుల ఉన్నఅపరిశుభ్రత ప్రాంతాలు, ప్లాస్టిక్ పేపర్సు పూర్తిగా తొలగింపు పక్రియ వేగవంతంగా కొనసాగుతున్నాయి ఈ సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజేష్ మాట్లాడుతూ డిపిఓ ఆదేశాలతో మే నెల 5 తేదీ నుండి ప్రారంభమయ్యే ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు దృష్టిలో పెట్టుకొనినేషనల్ హైవే రోడ్డుకి ఇరువైపులా ఉన్న అపరిశుభ్రతను దాదాపు 60 మంది కూలీలతో పూర్తిగా తొలగింపు ప్రక్రియ చేస్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ




**కలికిరి మేజర్ న్యూస్ :** కలికిరి మండల కేంద్రంలోనిప్రభుత్వం ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ విలువలను పెంపొందించడం కోసం మరియు విద్యా ఉపాధిలో లబ్ధి చేకూర్చడానికి స్పోర్ట్స్ యూనిట్స్ ను పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పీఎం శ్రీనిధిలు 30 వేల రూపాయలతో స్పోర్ట్స్ యూనిఫామ్ కొనుగోలు చేసి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలోస్పోర్ట్స్‌మాస్టర్‌ఎస్‌సురేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వైసీపి మదనపల్లె పట్టణ ప్రధాన కార్యదర్శిగా షేక్ నవాజ్ అలీ

– శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు,కార్యకర్తలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శిగాషేక్‌నవాజ్‌అలీ (ఎస్.జీ.ఎస్ నవాజ్)నినియమిస్తూ పార్టీ అధిష్టానం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం నవాజ్ అలీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పట్టణ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మదనపల్లె పట్టణంలో వైఎస్ఆర్సిపి బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటానని, 2029 నాటికి పార్టీని మరింత పటిష్ఠంగా తయారు చేసి గెలుపే లక్ష్యంగా శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. నిస్సార్ అహ్మద్ సూచనలు,సలహాలు తీసుకొని పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. తనకు ఈ పదవి దక్కడానికి సహకరించిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఇంచార్జి నిస్సార్ అహ్మదులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన న్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## జాతీయస్థాయి హ్యాక్ ఫెస్టా -2025లో మిట్స్ విద్యార్థి ప్రతిభ



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి సి.బాలాజీ పుత్తూరు సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ స్థాయి హ్యాక్ ఫెస్టా -2025 పోటీలలో ప్రతిభ కనపరచి రెండవ బహుమతిగా రూ.15 వేలు నగదు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ హ్యాకథాన్ లో విద్యార్థులు,స్టార్టప్ లు,టెక్నాలజీకి సంబంధిచిన తమ సృజనాత్మకతను, సమస్య పరిష్కార నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశాన్ని పొందారన్నారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ),మెషీన్ లెర్నింగ్ (ఎం.ఎల్), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి),సైబర్ సెక్యూరిటీ,బ్లాక్‌చెయిన్ వంటి అత్యాధునిక సాంకేతికతలపై చర్చలు,ప్రాజెక్టుల అభివృద్ధి,ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ టెక్నాలజీ నిపుణులు,పరిశ్రమ నాయకులు,శాస్త్రవేత్తలు హాజరై తమ అనుభవాలను పంచుకున్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్సు విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.భాస్కర్ సహాయ,సహకారంతో ప్రతిభ కనపరిచిన బాలాజీ ని విభాగాధిపతి డాక్టర్ కుసుమ,కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తదితరులు అభినందనలు తెలియజేశారు

## రెడ్డివారిపల్లిలో ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

– హాజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లె మండలం,దుబ్బిగానిపల్లిలో పంచాయతీ సర్పంచ్ బుడ్డన్న,వైసిపి సీనియర్ నాయకులు డైరీ డే చంద్రారెడ్డి ఆహ్వానం మేరకు రెడ్డివారిపల్లిలో నూతనంగా నిర్మించిన రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠా మరియు ప్రత్యేక పూజ కార్యక్రమంలో మదనపల్లె నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ముందుగా నిస్సార్ అహ్మదుకు సర్పంచ్ బుడ్డన్న,డైరీ డే చంద్రారెడ్డి,వైసిపి నాయకులు,గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో స్థానికులతో కలిసి నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి,ఆశీర్వాదం ఇచ్చారు. శ్రీరాముడి పాలనను నేటి పాలకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. శ్రీరామచంద్ర ప్రభువు



కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుడ్డన్న,డైరీ డే చంద్రారెడ్డి,కృష్ణమూర్తి, చంద్రశేఖర్,సీన, బోడెప్ప, చరణ్, మహేష్ బాబు,మల్లికార్జున రెడ్డి,కరీముల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు,ఎంపీటీసీలు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## చింతకొమ్మదిన్నె గంగమ్మ తల్లిని దర్శించుకున్న చమర్తి

**సిద్ధవటం, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలంలో రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు చింతకొమ్మ దీన్నె గంగమ్మ తల్లి నీ దర్శించుకున్నారు. శుక్రవారం టక్కోలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సిరిగిరెడ్డిశంకర్‌రెడ్డిమనవరాలుపుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చింతకొమ్మదిన్నె గంగమ్మతల్లినిదర్శించుకున్నఆయననుఆలయపూజలుఘనంగా సత్కరించారు. అనంతరం శంకర్ రెడ్డి, జగన్మోహన్ రాజును శాలవా తో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారి మనవరాలును దీవించడం జరిగింది. అనంతరంవారుఏర్పాటుచేసినవిందుకార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



